క్లుప్తంగా

అర్హులందరికీ పథకాల ఫలాలు



మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్

పెద్దపల్లిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల జారీ, ఆత్మీయభరోసా, రైతుభరోసా పథకాల ద్వారా అర్హులందరికీ ఫలాలు అందేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ అన్నారు. పెద్దపల్లిలో ఆదివారం సుల్తానాబాద్, పెద్దపల్లి మున్సిపల్ సిబ్బందితో సమావేశమై సర్వే సమయంలో పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని, పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని ప్రజలకు వివరించాలన్నారు. 21నుంచి 23 వరకు వార్డుల వారీగా గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల పేర్లను ప్రకటిస్తామన్నారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ మేనేజర్లు శివప్రసాద్, అలీం, ఏఈ సతీశ్, టీపీవో వినయ్‌తో పాటు శ్రీశైలం, నాగవేణి ఉన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులతో సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై టి.ఉదయ్‌కిరణ్

జ్యోతినగర్: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, ఎన్టీపీసీ ఎస్సై టి.ఉదయ్‌కిరణ్ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్ జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో స్పోర్ట్స్ క్లబ్ ఎన్టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆదివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పోటీల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని, క్రీడాస్ఫూర్తిని చాటాలని సూచించారు. జిల్లాలోని పలు మండలాల నుంచి 22 జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. చెప్యాల రామారావు, ఆర్.ఉపేందర్, హెచ్.రమేశ్, వెంకట్రావు, మునీందర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, శంకర్, రవికృష్ణ, హరికుమార్, అల్లం కార్తీక్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులు పరిశీలన



మోడల్ హౌస్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు

సుల్తానాబాద్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా పంచాయతీ కార్యదర్శులు పనిచేయాలని ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి ఆదేశించారు. సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు.

జాగ్రత్తలు పాటించాలి



అవగాహన కల్పిస్తున్న సీఐ అనిల్

పెద్దపల్లిరూరల్: రోడ్లపై వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్ అన్నారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ ప్రాంతంలో హమాలీలతో సమావేశమై ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా పద్ధతులపై అవగాహన కల్పించారు. మాసోత్సవాల్లో భాగంగా చేపట్టిన అవగాహన కార్యక్రమంలో సీఐ అనిల్ మాట్లాడారు. బైక్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కారు నడిపేవారు సీటుబెల్టు ధరిస్తే ప్రమాదం జరిగినా ప్రాణాలతో బయటపడొచ్చన్నారు.

సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో ఆదివారం సగర సంఘం క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు బిక్షపతితో పాటు సదయ్య, శ్రీనివాస్, నరేశ్, విజయ్, సతీశ్, సమ్మయ్య, రాజమౌళి ఉన్నారు.

క్షయ నిర్మూలనే లక్ష్యం

- జిల్లాలో వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు ప్రత్యేక సర్వే
- వ్యాధి వ్యాప్తిచెందకుండా వైద్యారోగ్యశాఖ చర్యలు
- మూడేళ్లలో 4010 మంది వ్యాధికి గురైన వైనం



ధర్మారం మండలం పాలితంలో ఏర్పాటు చేసిన క్షయ వ్యాధిగ్రస్తుల నిర్ధారణ క్యాంపు (ఫైల్)

ఎలిగేడు: క్షయను 2025నాటికి దేశవ్యాప్తంగా నిర్మూలించాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యం. ఇందులో భాగంగానే జిల్లా అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. క్షయ బారిన పడిన వారి నుంచి మరొకరికి వ్యాపించకుండా అనుమానితులను గుర్తించి ఇంకొకరికి సోకకుండా జాగ్రత్త చర్యలు చేపట్టింది. వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు 100రోజుల ప్రణాళికను గత డిసెంబర్ 7 నుంచి జిల్లాలో ప్రారంభించగా మార్చి 17వరకు కొనసాగనుంది.

4010 మంది వ్యాధిగ్రస్తుల గుర్తింపు..

క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు జిల్లాలోని గ్రామాల్లో చాటింపు చేసి జీపీ కార్యాలయాల వద్ద పట్టణాల్లో ఏరియా వైజ్‌గా క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఇంటింటా ఆశావర్కర్ల ద్వారా సర్వే చేయిస్తున్నారు. క్షయ అంటువ్యాధి కావడంతో ఒకరి నుంచి మరొకరికి సోకకుండా కట్టడి చేసేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. గడిచిన మూడేళ్లలో దాదాపు ఏడాదికి 20వేల వరకు, మూడేళ్లలో దాదాపు 60వేల వరకు అనుమానితుల నుంచి తెమడ శాంపిల్స్ సేకరించి పరీక్షలు చేశారు. అందులో 4,010 వ్యాధిగ్రస్తులను గుర్తించారు. వారికి అవసరమయ్యే మందులు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుంది.

అర్బన్ ప్రాంతాల్లో ఎక్కువ మంది..

క్షయ గ్రామీణ ప్రాంతాల్లో కంటే అర్బన్ ప్రాంతాల్లో కాలుష్యంతో ఎక్కువగా వస్తుందని వైద్యాధికారులు పేర్కొంటున్నారు. ఎక్కువ రామగుండం, పెద్దపల్లి మున్సిపాలిటీలలో ఎక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

అనుమానితుల గుర్తింపునకు సర్వే..

క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ప్రభుత్వం ఆశావర్కర్ల ద్వారా ఇంటింటి సర్వే చేపట్టింది. దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, ఛాతినొప్పి, రక్తం పడటం, ఎడతెరపి లేకుండా దగ్గు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి ఆరోగ్యఅంశాలపై వివరిస్తున్నారు. ఇదిలా ఉండగా క్షయ వ్యాధిగ్రస్తులకు నిక్షయ్ మైత్రీ కార్యక్రమంలో భాగంగా గతేడాది 2024లో 287మందికి న్యూట్రిషన్ కిట్లను రెడ్‌క్రాస్ సొసైటీ, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు.

సర్వే చేపట్టి క్యాంపులు నిర్వహిస్తున్నాం



క్షయరహిత జిల్లాగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు గ్రామాల్లో సర్వే చేపట్టి క్యాంపులు నిర్వహిస్తున్నాం. వ్యాధి వ్యాప్తి చెందకుండా, మరణాల రేటు తగ్గించేందుకు చర్యలు తీసుకున్నాం. హైరిస్కు ఉన్న వారందరికీ పరీక్షలు చేయిస్తున్నాం. వ్యాధి నిర్ధారణ అయిన రోగులకు 45రోజుల్లోగా రూ.3వేలు అందజేయడంతోపాటు ఉచితంగా మందులు అందిస్తున్నాం. అనుమానితుల నుంచి తెమడ సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నాం. ఎక్కువగా కాలుష్య సమస్యతో అర్బన్ ప్రాంతాల్లో ఈ వ్యాధి వస్తుంది.

– డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి, జిల్లా క్షయవ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్

చివరి దశకు వరినాట్లు

- జిల్లాలో సాగు విస్తీర్ణం 1,03,525
- ఇప్పటివరకు పూర్తయిన సాగు 1,01,525 ఎకరాలు
- కూలీల కొరతతో పక్కరాష్ట్రాల నుంచి నాటుకు వస్తున్న వైనం



నాటు వేస్తున్న మహిళలు

సుల్తానాబాద్: జిల్లాలో వరినాట్లు చివరి దశకు చేరుకున్నాయి. డిసెంబర్ చివరి వారం నుంచి నాట్లు వేయడం మొదలుపెట్టారు. మొదటా బోరుబావుల వద్ద రైతులు నాటు వేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని వదలడంతో చివరి భూములకు వారబందీ ద్వారా ఎస్సారెస్పీ సాగునీరు సరఫరా చేస్తున్నారు. జనవరి చివరిలోగా నాట్లు పూర్తి కావస్తాయని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి తెలిపారు. జిల్లాలో 1,03,525 ఎకరాల ఆయకట్టు ఉంది. జిల్లాలో ఇప్పటివరకు 1,01,525 వరకు వరినాటు వేశారు.

కూలీల కొరత..

గ్రామాల్లో మహిళా కూలీల కొరత ఏర్పడింది. దీంతో పశ్చిమబెంగాల్, ఒడిషా, బీహార్, తమిళనాడు ప్రాంతాల నుంచి కూలీలు వరినాట్లు వేయడానికి వస్తున్నారు. గ్రామాల్లో ఉంటూ వరినాట్లు వేస్తున్నారు. కొందరు రైతులు వ్యవసాయ అధికారులు చెప్పినట్టు వడ్లు చల్లుకున్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు



జిల్లాలో 1,03,525 ఎకరాల్లో వరిసాగు అవుతుంది. ఇప్పటివరకు 1,01,525 ఎకరాల్లో నాటు పూర్తి చేశారు. ఈనెల చివరి వరకు 100శాతం పూర్తవుతుంది. రైతులకు అవసరం ఉన్న కాంప్లెక్స్ ఎరువులు, యూరియా రైతులకు అందుబాటులో ఉన్నాయి.

– ఆదిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి, పెద్దపల్లి



రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని గోలివాడ గోదావరినది ఒడ్డు పూర్తిగా వ్యర్థాలతో నిండిపోయింది. భక్తులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఒడ్డున ఉత్సవమూర్తుల ఫొటోలు, పూజా సామగ్రి, పూలు ఒడ్డున చిందరవందరగా ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. పంచాయతీ పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించాలని భక్తులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి

గోదావరిఖని: కార్మికుల సమస్యల పరిష్కారానికి బీఎంఎస్ కృషి చేస్తుందని బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక మార్కండేయకాలనీలోని విశ్వహిందూ పరిషత్ భవనంలో బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో నూతన బొగ్గుగనుల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సింగరేణి ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరారు. బొగ్గుగనుల్లో జరుగుతున్న ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు మండ రమాకాంత్, పులి రాజారెడ్డి, సారంగపాణి, ఆకులహరిన్, కారంపూడి శ్రీనివాసరాజు, మాదాసు రవీందర్, కద్రావుల మహేశ్ పాల్గొన్నారు.

ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణపై లేదు



మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యానికి బొగ్గు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణపై లేదని ఏఐటీయూసీ కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ ఆరోపించారు. స్థానిక భాస్కర్‌రావుభవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీడీకే–5 ఓసీపీలో యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందన్నారు. ట్రైనింగ్ లేని ఆపరేటర్లతో వోల్వోలను నడిపించి ప్రమాదాలకు కారణమవుతున్నారన్నారు. టెక్నీషియన్స్ లేకుండా మజ్దూర్లతో పనులు చేయిస్తున్నారని, ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. కార్మిక వ్యతిరేక విధానాలు మార్చుకోకపోతే మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలు బహిష్కరిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు మాదన మహేశ్, రంగు శ్రీనివాస్, గుర్రం ప్రభుదాస్, గండి ప్రసాద్, ఉదయభాను, మాదిరెడ్డి శ్రీధర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న పాల్గొన్నారు.

ప్రమాదకరంగా పెద్దాపూర్-తేలుకుంట రోడ్డు



పెద్దాపూర్ నుంచి తేలుకుంటకు వెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న రోడ్డు

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ నుంచి తేలుకుంటకు వెళ్లే దారిలో గ్రామ సమీపంలో తారు రోడ్డు అంచుల వరకు పొలంలో కూలి ప్రమాదకరంగా మారింది. పాఠశాల బస్సులు నడుస్తుండడంతో ఎదురెదురుగా బస్సులు వస్తే, కనపించక పొలంలో పడిపోయే అవకాశం ఉంది. అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

• బీసీలకు టికెట్లు ఇవ్వండి

సుల్తానాబాద్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలకు టికెట్లు కేటాయించిన పార్టీలకే తమ మద్దతు ఉంటుందని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆరె మహేందర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలకు టికెట్లు టికెట్ కేటాయించాలని ఆయన అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ దశరథం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి, నిఖిల్, అభిషేక్ పాల్గొన్నారు.

• సీతారామ సేవాసదన్‌కు అంబులెన్స్ వాహనం

మంథని: మంథనిలోని సీతారామ సేవాసదన్‌కు బోయింగ్ ఇండియా సహకారంతో నూతన అంబులెన్స్ అందించారు. ఈ వాహనాన్ని సేవాసదన్ వ్యవస్థాపకులు గట్టు నారాయణ గురూజీ ప్రారంభించారు. మంథనికి చెందిన యజ్ఞంభట్ల ప్రవీణ రాజేశ్వర్, రజన్ జైన్ సహకారంతో వాహనం సమకూర్చినట్లు పేర్కొన్నారు. సదన్ అధ్యక్షుడు కేవీఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి గణపతి ఉన్నారు.

• విద్యార్థులకు బెల్టుల ప్రదానం

మంథని: సిటోరియో కరాటే విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేసినట్లు కరాటే శిక్షకుడు కావేటి సమ్మయ్య తెలిపారు. పోటీల్లో 15 మంది చొప్పున ఎల్లో, ఆరెంజ్, 10మంది గ్రీన్, ఐదుగురు బ్లూ బెల్ట్‌కు అర్హత సాధించినట్లు సమ్మయ్య తెలిపారు. మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ, వైస్‌చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్ వీకే రవి, నాయకులు వొడ్నాల శ్రీనివాస్, అజీంఖాన్, గోటికార్ కిషన్, సాదుల శ్రీకాంత్ ఉన్నారు.

• మాల మహానాడు జాతీయాధ్యక్షుడిపై ఫిర్యాదు

సుల్తానాబాద్: మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గుండా థామస్ సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను రాళ్లతో కొట్టి చంపుతానని బెదిరింపులకు, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

• సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ముత్తారం: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ముత్తారం ఎస్సై నరేశ్ సూచించారు. ఆదివారం రాత్రి ముత్తారంలో పోలీస్ కళాబృందంతో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా డయల్ 100కు సమాచారం అందించాలన్నారు.

• దహన సంస్కారాలు అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ఫెర్టిలైజర్‌సిటీ: పోలీసుల వస్తేనే దహన సంస్కారాలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ అన్నారు. పాలకుర్తి మండలం గుంటూరుపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ భూమిలో ఉన్న శ్మశాన వాటికలో ప్రభుత్వ నిధులతో వసతులు ఏర్పాటు చేశారు. కానీ కొందరి వ్యక్తులు ఒకే కులానికి చెందిన వారిని ఖననం చేయడం జరగుతుందని అంటూ మాట్లాడడం ఎంతవరకు సమంజసం అన్నారు. దీనిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఇప్పటికీ ఎలాంటి పురోగతి లేదన్నారు. అధికారులు స్పందించి ఇటీవల దహన సంస్కారాలు అడ్డుకున్న వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. మేకల కొమురయ్య, బక్కతట్ల కుమార్, పల్లె శ్రీనివాస్, పొన్నం రాజమణి, వినోద్, మల్లెత్తుల నాగరాజు, పెద్ద కొమరయ్య, అర్కుటి కుమార్, కొమురయ్య, వరుణ్, సతీశ్ పాల్గొన్నారు.

• రేపటి నుంచి గ్రామసభలు

కాల్వశ్రీరాంపూర్: రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేపట్టిన కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలపై ఆయా గ్రామాల్లో ఈనెల 21, 22, 23 తేదీల్లో గ్రామసభలు నిర్వహిస్తామని ఎంపీడీవో రామ్మోహనా చారి ఒక ప్రకటనలో తెలిపారు. 21న ఆశన్నపల్లి, ఆరెపల్లి, పందిల్ల, తారుపల్లి, కిష్టంపేట, ఎదులాపూర్, పెగడపల్లి, కూనారం, 22న మడిపెల్లి, పెద్దంపేట్, మీర్జంపేట్, లక్ష్మీపూర్, పెద్దరాతుపల్లి, జాఫర్‌ఖాన్‌పేట్, మొట్లపల్లి, కాల్వశ్రీరాంపూర్, వెన్నంపల్లి, 23న అంకంపల్లి, చిన్నరాతుపల్లి, మంగపేట్, గంగారం, ఇప్పలపల్లి, మల్యాల, మడిపెల్లి, మడిపెల్లి కాలనీల్లో గ్రామసభలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

• 21 నుంచి ప్రజాపాలన గ్రామసభలు

సుల్తానాబాద్: ప్రజాపాలన గ్రామసభలు 21 నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దివ్యదర్శన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. 21న సుల్తానాబాద్, కందునూరుపల్లి, సుద్దాల, కనుకుల, రామునిపల్లి, కదంబాపూర్, గొల్లపల్లి, నారాయణరావుపల్లె, దుబ్బపేట, కాట్నపల్లి, గట్టెపల్లి, నీరుకుల్ల, రేగడి మద్దికుంట, అల్లీపూర్, మియాపూర్, 22న తొగర్రాయి, పూసాల, మంచిరామి, ఐతరాజుపల్లి, గర్రెపల్లి, చిన్నబొంకూర్, చిన్నకల్వల, నారాయణపూర్, 23న బొంతకుంటపల్లి, నర్సయ్యపల్లి, సాంబయ్యపల్లి, కొదురుపాక, దేవునిపల్లిలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన చందర్



మొక్క అందిస్తున్న చందర్

గోదావరిఖని: బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదివారం కలిశారు. మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందించారు. అలాగే బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిశారు.

కేటీఆర్‌కు ఆహ్వాన పత్రిక



ఆహ్వాన పత్రిక అందిస్తున్న కౌశిక హరి

రామగుండం: కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రతినిధి కౌశిక హరి–లత దంపతుల కూతురు నివేదిక వివాహ ఆహ్వానపత్రికను ఆదివారం హైదరాబాద్ నందినగర్‌లోని ఆయన స్వగృహంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అందజేశారు. ఫిబ్రవరి 3న పెద్దపల్లిలోని రాధాకృష్ణ కన్వెన్షన్‌లో జరిగే వివాహ వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



యైటింక్లయిన్‌కాలనీ: ఆత్మీయ సమ్మేళనం



కాల్వశ్రీరాంపూర్: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం ఆర్జీ–2ఏరియా యైటింక్లయిన్‌కాలనీ సెక్టార్–3 సింగరేణి పాఠశాలలో 2002–03లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం వారికి చదువు చెప్పిన గురువులను సన్మానించారు.

కాల్వశ్రీరాంపూర్: రెండు దశాబ్దాల కింద ఒకే స్కూల్లో చదువుకున్న పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం మంగపేటలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు శాలువాలు కప్పి సన్మానించి పాదాభివందనం చేశారు. ఉపాధ్యాయులు నారాయణగౌడ్, స్వామిదాస్, సీతాబాయి, జానీబాషా, సునీత, కుమారస్వామి, వసంత, స్వరూప పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలుస్తాం

సుల్తానాబాద్: రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ సీట్లు కైవసం చేసుకుంటుందని పార్టీ మండలాధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్‌ఆర్ గార్డెన్‌లో ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ చేసిన మన్‌కీ బాత్ కార్యక్రమం వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో పోటీ చేయడమే కాకుండా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటామన్నారు. అనంతరం ఆయనను గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు సన్మానించారు. పార్టీ నాయకులు మల్క భాగ్యలక్ష్మి, కొల్లూరి సంతోష్, ఇగురం రామస్వామి, పెరక రమేశ్, మెండె శంకరయ్య, రమేశ్, కుమార్‌రెడ్డి, వడ్లకొండ మహేశ్‌గౌడ్, శేఖర్ మాస్టర్, జెట్టి శ్రీనివాస్, రాంరెడ్డి, పొన్నం మణికాంత్, కుమార్, బాలకృష్ణ, దాసరి వెంకటేశ్, రాజు, పాలం వేణు, వెంకటేశ్, మనోహర్, రాజు, దశరథం పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయండి



నివాళి అర్పిస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: అంబేడ్కర్ ఆశయాల సాధనకు ప్రతీఒక్కరు కృషిచేయాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం నాయకుడు దుర్గప్రసాద్ అన్నారు. ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం యైటింక్లయిన్‌కాలనీలో నిర్వహించిన పూలే, అంబేడ్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆల్ ఇండియా యువజన సంఘం నాయకులు రవికుమార్, మోహన్, ఉదయ్‌కుమార్, సదానందం, శంకర్ దయాల్ శర్మ, రవి, దేవేందర్‌రెడ్డి, ఎండీ బషీర్, రాజనర్సు పాల్గొన్నారు.